ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 17
సంచిక : 122
పేజీలు : 3
గురువారం, జనవరి 22, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ





## మొదలైన మేడారం జాతర సందడి

**టీ మీడియా, జనవరి 21 , భద్రాచలం** :పట్టణం లో మేడారం కు వెళ్లేందుకు సిద్ధమవుతున్న భక్తులు.. మేడారం వెళ్లే ముందు వారి ఇళ్లలో వడిపాల బియ్యం అనే పూజా కార్యక్రమం చేపట్టి అందరిని ఆహ్వానిస్తారు, ఎవరైతే మేడారం వెళ్లలేని, వీలుకానీ భక్తులు ఉంటారో ఈ కార్యక్రమం కు వచ్చి ఆ పూజా కార్యక్రమం లో పాల్గొంటారు. సమ్మక్క, సారక్క కు సారే రూపంలో పసుపు, కుంకుమ, గాజులు, బియ్యం, బెల్లం, కొబ్బరి కుడకలు మొదలగు పూజా సామాగ్రి ని అమ్మవారికి సారే రూపంలో వీరి ద్వారా పంపించడం జరుగుతుంది, ఇంత మంచి కార్యక్రమం భద్రాచలం పట్టణం లోని ఒక ఇంటిలో జరిగింది, చాలామంది భక్తులు ఈ పూజా కార్యక్రమం లో పాల్గొని అమ్మవారి ప్రసాదం ను స్వీకరించారు.



### యుద్ధోన్మాదంతో
## పెట్రేగి పోతున్న ట్రంప్

**పాలకుల విధానాలపై ప్రజా చైతన్యం చేయాలి**

**రాటుదేలిన పోరాట యోధుడు రేమల బిక్షం**

**- సీపీఎం నేత పీ. సోమయ్య**

**టీ మీడియా,జనవరి21, సింగరేణి (కారేపల్లి):** యుద్ధోన్మాదం టారీప్ పెంచటం వంటి చర్యలతో ప్రపంచం పై అమెరికా అధ్యక్షులు ట్రంపు పెట్రేగి పోతున్నాడని సీపీఎం రాష్ట్ర నాయకులు పీ. సోమయ్య విమర్శించారు. కారేపల్లి మండలం

మిగతా 3లో

## భారత రాజ్యాంగానికి ఎన్నెన్నో సవాళ్లు

- దేశంలో నానాటికీ పెరుగుతున్న అసమానతలు
- ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపల్ ప్రొ.కాశీం



**టీ మీడియా జనవరి 21 , ఖమ్మం ప్రతినిధి:** భారత రాజ్యాంగం కులతత్వం, మతతత్వం, కార్పొరేట్ రాజకీయాల పెత్తనం, అవినీతి, లౌకికతత్వం లోపించటం, అణగారిన వర్గాల సమస్యలు, ప్రాథమిక హక్కుల అమలులో అడ్డంకులు వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కాశీం ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక, ఆర్థిక న్యాయం, సమానత్వం, భిన్నత్వంలో ఏకత్వాన్ని ఇవి దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. ఎసచవతీతీచఫచవతీతీచ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో స్థానిక మంచికంటి మీటింగ్ హాల్ లో బోడపట్ల రవీందర్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన 'భారత రాజ్యాంగం– ఎదురవుతున్న సవాళ్లు'పై సెమినార్ లో కాశీం విశ్లేషించారు. భారత రాజ్యాంగానికి జీవధాతువులైన ప్రాథమిక హక్కులు– ప్రజాస్వామ్యం సందిగ్ధంలో పడినవి అన్నారు. అసమానతలు లేని రాజ్యాంగ



పరిరక్షణే కమ్యూనిస్టుల లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, లింగ, ప్రాంతం, భాష అసమానతలు లేని రాజ్యాంగాన్ని కోరుతున్నామని తెలిపారు. ప్రాథమిక హక్కులు అమలైన చోట ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని నెహ్రూ అన్న మాటలకు భిన్నమైన పరిస్థితులు నేడు ఉన్నాయన్నారు. దేశ ప్రజలకు విశ్రాంతితో జీవించే స్థితి కూడా లోపించింది అన్నారు. వర్గ అసమానతలు తగ్గించాలని రాజ్యాంగం చెబుతున్నా... నానాటికీ అవి పెరిగిపోతూనే ఉన్నాయన్నారు. పార్లమెంటరీ విధానమంటే ఓ మనిషికి ఓటు హక్కు ఉండటం, ప్రజాస్వామ్యానికి ఓటు అనేది విలువైనదై ఉండాలని చెప్పారు. ప్రతిపక్షాలు బలీయమైన శక్తిగా ఉండాలన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రభుత్వ రూపం, సామాజిక వ్యవస్థ రూపమని పేర్కొన్నారు. అటువంటి ప్రజాస్వామ్యంలో నియంతృత్తో చట్టాలు రూపొందించకూడదని రాజ్యాంగం చెబుతోందని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజా చైతన్యం పరిఢవిల్లటమని అర్థం అన్నారు. కారల్ మార్క్స్ చెప్పినట్లు వర్గ రహిత సమాజం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమాజాన్ని విప్లవకరంగా మార్చాల్సిన బాధ్యత కమ్యూనిస్టులదేనని సూచించారు. నిస్వార్థ పోరాట చరిత్ర కమ్యూనిస్టులకే ఉందని.... నిర్బంధాలు దాడులు హత్యలు ఉన్నా కమ్యూనిస్టు సిద్ధాంతానికి చావు లేదని, అదే పెట్టుబడిదారులు, దోపిడీదారుల భయం అని పేర్కొన్నారు. చలనంలో ఉండే మెదడు సమాజం ప్రగతిదాయకంగా మారాలని ఆశిస్తుందని మార్క్స్ మాటలను గుర్తు చేశారు.

**లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తున్న కుల, మత తత్వాలు**

కులతత్వం, మతతత్వం:

మిగతా 3లో

## కులాంతర వివాహానికి అందని ప్రోత్సాహకం

- **నిరీక్షణలో లబ్ధిదారులు**

**టీ మీడియా, జనవరి 21 ,నల్గొండ :** కుల వివక్షతను రూపుమాపడానికి ప్రభుత్వం అనేకరకాలుగా ప్రయత్నిస్తోంది. దీనిని అంతమొందించేందుకు అనేక చర్యలు తీసుకుంటోంది. అయితే కులాంతర వివాహాలంటే పల్లెప్రాంతాల్లో ఇప్పటికీ ప్రతికూల పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి వివాహాలను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. షెడ్యూల్ సామాజిక వర్గానికి చెందిన వారిని ఇతర కులాలు వారు వివాహం చేసుకుంటే ప్రోత్సాహక నిధులు మంజూరు చేస్తున్నాయి. అంతరాలను తొలగించి అండగా నిలిచేందుకు రూ.2.50 లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాయి. కాగా ఈ నిధులు ఏళ్ల తరబడి పెండింగ్?లో ఉండటంతో పలుచోట్ల దంపతులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. మరోవైపు ఈ పథకంపై చాలా మందికి అవగాహన లేక దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు.

**నిర్ణీత వ్యవధిలో ఆర్థికసాయం అందక**

ఉన్నత ఆశయంతో ప్రారంభించిన ఈ పథకంపై అవగాహన కల్పించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. అర్జీదారులకు ప్రభుత్వం సకాలంలో నిధులు కేటాయించక లబ్ధిదారులకు నిర్ణీత వ్యవధిలో ఆర్థికసాయం అందడం లేదు.ఒకవేళఅందినా ,మూడేళ్లపాటు ఆమొత్తాన్ని తీసుకోకుండాఎ ఫ్డీ చేస్తుండటంతో వినియోగించుకోలేకపోతున్నారు. ఇదిలా ఉండగా కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం నుంచి రక్షణ కరవవుతోంది. కొన్ని సందర్భాల్లో ఆ దంపతులకు ప్రాణాలకే ముప్పు వాటిల్లుతోంది. ప్రభుత్వాలు స్పందించి పథకంపై అవగాహన చేపట్టి సాయం వెంటనే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇటీవల కొందరికి మంజూరయ్యాయని, త్వరలో ప్రభుత్వం అందరికీ అందజేస్తుందని సూర్యాపేట జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిణి దయానంద రాణి పేర్కొన్నారు. అర్జీలను పరిశీలిస్తున్నామని, కొన్ని ప్రభుత్వానికి నివేదించామని, త్వరలోనే వారి ఖాతాలో నిధులు జమ అవుతాయని తెలిపారు.

**1,026 మంది నిరీక్షణ**

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 1,026 మందికి రూ.25.04 కోట్లు మంజూరు చేయాల్సి ఉంది. 1980 సంవత్సరం నుంచి ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తోంది. మొదట్లో రూ.30 వేలు అందించగా ఆ తరువాత దీనిని 1993లో రూ.40 వేలకు, 2011లో రూ.50 వేలకు పెంచుతూ ప్రోత్సహించారు. కాగా 2019 అక్టోబరులో ఏకంగా రూ.2.50 లక్షలకు పెంచారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సగం చొప్పున ఇచ్చే ఈ మొత్తాన్ని దంపతుల సంయుక్త ఖాతాలో మూడేళ్ల కాలానికి ఫిక్స్?డ్? డిపాజిట్ చేస్తారు. దీనికోసం దంపతులు ఈ– పాస్? పోర్టల్?లో దరఖాస్తు చేసుకోవాలి. ఆ ప్రతులను జిల్లా షెడ్యూల్? కులాల సంక్షేమశాఖ కార్యాలయంలో



సమర్పించాలి. విడతల వారీగా పదుల సంఖ్యలోనే మంజూరు అవుతుండటంతో ఈ మొత్తం పూర్తయ్యే సరికి ఏళ్ల సమయం పడుతుందని లబ్ధిదారులు చెబుతున్నారు.

## మావోయిస్టులు పోయారు దాచిన ఆయుధాలు మిగిలాయి

- భూమిలో భారీగా దొరుకుతున్న మావోయిస్టు డంపులు

**టీ మీడియా, జనవరి 21 , చర్ల**

మావోయిస్టులు అడవి ప్రాంతంలో అక్కడక్కడా ఆయుధాలు, పేలుడు సామగ్రి నేలమాళిగలలో (డంప్) చిన్న, పెద్ద గుంతలు తీసి దాచి ఉంచారు. డంప్ గుంతల వివరాల సమాచారం ముఖ్య నాయకులకు మాత్రమే తెలిసి ఉంటుంది. ఆ ముఖ్య నాయకులు ఇప్పుడు అవసాన దశలో ఉన్నారు. నాయకులు దాదాపుగా ఎన్‌కౌంటర్లలో మరణించడం, లొంగిపోవడం జరిగింది. ఉన్న కొద్ది మంది తలో దారి అయ్యారు. లొంగిపోయిన మావోయిస్టులు పోలీసులకు ఇస్తున్న సమాచారంతో ఆయుధాల గుట్టు తెలిసిపోతోంది. లొంగిపోయిన వారిస్తున్న సమాచారంతో అడవిలో దాచి ఉంచిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం గరియాబాద్ జిల్లా శోభా పోలీస్ స్టేషన్ పరిధిలోని రక్షాపాత్ర గ్రామ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు గుంతలో దాచి ఉంచిన ఒక ఏకే 47, ఒక 12 బోర్ పిస్టల్ ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరియాబంద్ జిల్లా పోలీస్ దళానికి చెందిన ఇ–30 బృందం అడవిలో ఆయుధాల డంప్‌ల గురించి వెతుకుతున్నారు. ఈ క్రమంలో డీజీఎన్ డివిజన్ కు చెందిన ఆయుధాలు గుంతలో లభించాయని జిల్లా పోలీసులు తెలిపారు.



## క్రీడాకారులను ప్రోత్సహించిన సర్పంచ్ శివరాం నాయక్

**టీ మీడియా జనవరి 21 , భూర్గంపహాడ్:** మండలం సారపాక లో చీఫ్ మినిస్టర్స్ కప్ 2026 ఆటల పోటీల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సారపాక మేజర్ పంచాయతీ సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ , ఉప సర్పంచ్ కన్నదారి రమేష్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లా డుతూ ఈ రోజుల్లో పిల్లలు మొబైల్ ఫోన్స్ కి, ఆన్లైన్ గేమ్స్ కి ఆసక్తి చూపిస్తున్నారు, ఇవన్నీ కాకుండా క్రీడారంగం లో సరైన శిక్షణ తీసుకొని రాణిస్తే మీ భవిష్యత్తు చాలా బాగుంటుంది అని, మీరు మీ కుటుంబానికి, మన గ్రామానికి ఆదర్శంగా నిలవాలని ఆటల్లో గెలుపు ఓటములు సహజం అని, స్నేహపూర్వక మైన భావంతో మీరందరూ ఉండాలి అని సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సారపాక గ్రామపంచాయతీ ఈవో, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వారాల వేణు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాన్, పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రహీం ఖాన్, ఫాదర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రప్రజల చెప్తాం

**-సినీ డైరెక్టర్ మహాలంక సేనాపతి**

**టీ మీడియా , జనవరి 21 ,తిరుమలాయపాలెం** :తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను ప్రజలకు చాటి చెబుతామని దొడ్డి కొమరయ్య సినిమా డైరెక్టర్ మహాలంక సేనాపతి అన్నారు బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సహ నిర్మాతల చేరికల ఉద్దేశంతో కొమ్ము రమేష్ సహకారంతో దొడ్డి కొమరయ్య సినిమా డైరెక్టర్ మహాలంక సేనాపతి సబ్బండ వర్గాల ప్రజల ఆత్మగౌరవంతో తెరకెక్కించాలని కనుమరిగిపోయిన తెలంగాణ వీరుల చరిత్రలు త్యాగాలు ఈ సమాజానికి తెలియజేయాలని దొడ్డి కొమరయ్య జీవిత కష్టసుఖాలను గురించి వివరించారు .కార్యక్రమంలో దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ ఖమ్మం జిల్లా కన్వీనర్ దామల్ల జయ, దొడ్డి కొమురయ్య సినిమా సహ సహ నిర్మాతలు రావుల శ్రీనివాస్, భూక్యా కృష్ణ, భూక్యా బాలాజీ, దేశ బోయిన రాము తదితరులు పాల్గొన్నారు.

# కాషాయం జెండా ఎగురవేస్తాం

**బిజెపి మండలకార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్**



**టీ మీడియా జనవరి 21 తిరుమలాయపాలెం** :నితిన్ నబీన్ బిజెపి నూతన జాతి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం ప్రతి కార్యకర్తకు గర్వకారణం. శ్రమ క్రమశిక్షణ సిద్ధాంతాలపై అంచలంచలమైన నమ్మకంతో ఎదిగిన నాయకత్వానికి ఇది నిదర్శనం.దేశ రాజకీయాల్లో యువతకు కొత్త దిశ చూపేలా నితిన్ నాయకత్వం బిజెపిని మరింత బలమైన శక్తిగా నిలబెడుతుందని విశ్వాసం ఉంది. తిరుమలాయపాలెం మండలం ప్రధాన కార్యదర్శి నలగట్టి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఖమ్మం జిల్లాలో కాషాయ జెండాను రెపరెపలాడించే బాధ్యతను ప్రతి కార్యకర్త భుజాలపై వేసుకొని పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# సాయిస్ఫూర్తి విద్యార్థులకు ఉద్యోగాలు



**టీ మీడియా ,జనవరి 21, సత్తుపల్లి:**మండల పరిధిలోని బి గంగారం గ్రామం సాయిస్ఫూర్తి ఆటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభను మరోసారి నిరూపించారు. టాటా గ్రూప్?కు చెందిన ప్రముఖ సంస్థ టాటా ఎలక్ట్రానిక్స్ నిర్వహించిన రిక్రూట్మెంట్ డ్రైవ్?లో కళాశాలకు చెందిన 53 మంది విద్యార్థినీ, విద్యార్థులు ప్రొడక్షన్ ట్రైనీ ఇంజనీర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఎంపికైన వారిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ నుంచి 12 మంది, కంప్యూటర్ సైన్స్ ఑ మెషిన్ లెర్నింగ్ నుంచి 11 మంది, ఏఐ ఑ ఎంఎల్, ఏఐ ఑ డీఎస్ విభాగాల నుంచి 18 మంది, ఈసీఈ నుంచి 4 మంది, ఈఈఈ నుంచి 8 మంది ఉన్నట్లు కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్?మెంట్ ఆఫీసర్ డాక్టర్ వి. కృష్ణారెడ్డి తెలిపారు. టాటా ఎలక్ట్రానిక్స్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ ఎంపిక ప్రక్రియకు కళాశాల నుంచి 92 మంది విద్యార్థులు హాజరుకాగా, రాత పరీక్ష, టెక్నికల్, హెచ్?ఆర్ మరియు మౌఖిక ఇంటర్వ్యూల ద్వారా తుది ఎంపిక జరిగినట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ స్థాయి ఎంపికల్లో తమ విద్యార్థులు నిలకడగా విజయాలు సాధించడం గర్వకారణమన్నారు. విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు, వినూత్న ఆలోచనలే ఈ విజయానికి కారణమని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు చివరి సంవత్సరం పూర్తి చేసిన వెంటనే విధుల్లో చేరనున్నట్లు, చెన్నై, హైదరాబాద్ కేంద్రాల్లో ఉద్యోగాలు లభించనున్నట్లు తెలిపారు. వీరికి సంవత్సరానికి రూ.2.4 లక్షల వేతనం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త, హెటిరో ఫార్మాస్యూటికల్స్ అధినేత, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్?గా విద్యార్థులను అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ, పరిశ్రమలతో అవగాహన ఒప్పందాల ద్వారా విద్యార్థులకు ఇంటర్న్?షిప్?లు, ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ టూర్లు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని ఇంజనీరింగ్ విభాగాధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారులు, అధ్యాపకులు పాల్గొని ఎంపికైన విద్యార్థులను అభినందించారు.



## రోడ్డు భద్రతపై అవగాహన

**టి మీడియా ,జనవరి 21, భద్రాచలంప్రతినిధి:** రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా టీజీఎంఆర్?ఎస్ అండ్ జెసి భద్రాచలం బాయ్స్ -1లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్?స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, సీట్?బెల్ట్ వినియోగించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడమేనని స్పష్టం చేశారు. పిల్లలు రోడ్లపై నడిచేటప్పుడు,సైకిళ్ళు తొక్కేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, ఆట స్థలంగా మార్చి రోడ్లపై ఇష్టమొచ్చినట్టు ఆడుకోవడం చేయరాదని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా విలువైన ప్రాణాలను కోల్పోయే పరిస్థితికి దారి తీస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,యువకులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



## ఎస్సై ని సన్మానించిన ప్రెస్ క్లబ్

**టీ మీడియా ,జనవరి 21,పెద్దమందడి**:పెద్దమందడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్దమందడి పోలీస్ స్టేషన్?కు నూతనంగా నియమితులైన ఎస్సై జలంధర్ రెడ్డిని ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. పెద్దమందడి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యలపై సత్వర స్పందన అందించాలని కోరారు.ముఖ్యంగా అక్రమ కార్యకలాపాల నియంత్రణ, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, మహిళలు మరియు బాలల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన ఎస్సై జలంధర్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ శాఖ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, మీడియా మరియు పోలీస్ శాఖల మధ్య సమన్వయం మరింత బలపడాలని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పెద్దమందడి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శులు, ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొని నూతన ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపారు.



## బోటి తండా సర్పంచ్ తులసిరామ్ మృతి

**నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్**



**టీ మీడియా,జనవరి21, సింగరేణి (కారేపల్లి):** నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన బోటి తండా సర్పంచ్ భూక్యా తులసిరామ్ అనారోగ్యం తో బుదవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసన సభ్యులు లావుడియా రాములు నాయక్ తులసి రామ్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, చిమలపాడు మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్,బోటితండా మాజీ సర్పంచ్ మౌనిక, పాటి మీద గుంపు మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు రవీందర్, చందర్, మత్రు, రాజా స్థానిక నాయకులు తదితరులు కూడా నివాళులు అర్పించారు.





## అభివృద్ధి ని కోరుకుంటున్న గాంధీనగర్ వాసులు

**టీ మీడియా, జనవరి 21 ,భూర్గంపహాడ్ :**మండలం గాంధీనగర్ లోని కృష్ణుడి మందిరం వీధి లో విపరీతమైన దోమలతో ఇళ్ళల్లోని ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, ఇళ్లలో ఉండే పరిస్థితి లేదు అని,సైడ్ కాలువలు సరిగా లేక మురికి నీరు విపరీతంగా నిలవడం వలన దోమలు తయారవుతున్నాయి, దీని వలన పిల్లలు, పెద్దలు అందరూ అనారోగ్యం కు గురి అవుతున్నారు అని, దోమల నివారణకి చర్యలు చేపట్టాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు..గత ప్రభుత్వం లోనే కృష్ణ మందిరం వీధికి సైడ్ కాలువ మంజూరు అయిందని కానీ ఇంతవరకు నిర్మాణం చేపట్టడం లేదు, ఎందుకో ఈ జాప్యం అని, నీరు నిలవని చోట, మెరక ప్రాంతాలలో కూడా సైడ్ కాలువల నిర్మాణం చేపడుతున్నారు, కానీ నిత్యం మురికి నీరు ప్రవహించే ఏరియాలో సైడ్ కాలువలు ఎందుకు నిర్మించడం లేదు అని అక్కడి వాసులు వాపోతున్నారు.వేంటనే ఇక్కడి సమస్యలు పరిష్కరించకుంటే కృష్ణ మందిరం వీధి కాలనీ వాసులు అంతా గ్రామపంచాయతీ వద్ద నిరసన కార్యక్రమాలు చేపడతాము అని భారతీయ జనతా పార్టీ నాయకులు చుక్కపల్లి బాలజీ గారు హెచ్చరించారు.

# విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్ కిషోర్ నాయక్



**టీ మీడియా, జనవరి 21 , భూర్గంపహాడ్** :మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్న సర్పంచ్ కిషోర్ నాయక్ ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు వార్డు మెంబర్లు చెప్పినటువంటి సమస్యలను తెలుసుకునేందుకు స్వయంగా పర్యటిస్తున్నారు. ఈరోజు 17వ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ మరియు ఉపసర్పంచ్ కన్నిదారి రమేష్, 17వ వార్డులో పర్యటించారు 17వ వార్డు మసీద్ రోడ్డు పుట్టపర్తి సాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్న డ్రైనేజీ ప్రమాదకరంగా ఉండడంతో తక్షణమే మరమ్మతులు చేపట్టాలని తెలియజేశారు, అదేవిధంగా అదే ప్రాంతంలో ఉన్నటువంటి ఒక వీధికి వెంటనే సిమెంట్ రోడ్డు వేయాలని ఆదేశించారు. ఉదయం తెల్లవారిన వెంటనే వీధి దీపాలు ఎక్కడ వెలుగుతూ కనిపించకూడదని పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.వీధుల్లో ఉన్న కరెంటు స్తంభాలకు విపరీతంగా కేబుల్ కలెక్షన్లు పెట్టి ఉన్న దృశ్యాలను చూసి విద్యుత్ అధికారులు పై అసంతృప్తి కనపరిచారు. తక్షణమే మేజర్ గ్రామపంచాయతీ సారపాకలో ఉన్న విద్యుత్ స్తంభాలకు ఉన్నటువంటి కేబుల్ కలెక్షన్ వైర్లు తొలగించేలా చర్యలు చేపడతామని తెలిపారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న గాలిపటాలు కూడా తీయలేని పరిస్థితిలో విద్యుత్ అధికారుల వైఖరి కనపడుతుందని తీవ్రంగా మండిపడ్డారు,ఒక్క విద్యుత్ స్తంభానికి 30 కలెక్షన్లు పెట్టి ఉండడం సరైన పద్ధతి కాదని దానివలన షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉందని, నిరుపేదలుగా ఉన్న ఇళ్లల్లో ఉన్న ఎలక్ట్రికల్ వస్తువులు షార్ట్ సర్క్యూట్ కి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తక్షణమే విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.



## జిల్లాలో ఎగిరిన తురక కాశ జెండా

### అధ్యక్షుడిగా ఇమాం ఏకగ్రీవం

**టీ మీడియా ,జనవరి 21, తిరుమలాయపాలెం :**ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం లోని సయ్యద్ నగర్ లో తురక కాశ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ బుధవారం తురక కాశ సంక్షేమ సంఘం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా తురక కాశ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షులుగా సయ్యద్ ఇమాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు అబ్దుల్ సలాం, ప్రధాన కార్యదర్శి షేక్ కమాల్, కోశాధికారి అక్బర్, కమిటి సభ్యులు షేక్ మస్తాన్, షేక్ ఖాసీం, షేక్ కరీం, సయ్యద్ మదార్, షేక్ జబ్బర్, సయ్యద్ అజీమ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు ఇమాం మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా తురక కాశల అభివృద్ధికై కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహీం, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు షేక్ మౌలాన, పాల్గొన్నారు.

## రెండో సీఎం కప్ క్రీడలు

**టీ మీడియా, జనవరి 21,తిరుమలాయపాలెం:**తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం రెండో సీఎం కప్ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన సీఎం కప్ క్రీడల కార్యక్రమంలో భాగంగా ఈ



పోటీలు నిర్వహిస్తున్నారు.రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రామసహాయం నరేష్ రెడ్డి సూచనలతో గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పోషకాహారం, సాయంత్రం స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా కానీల్ కుమార్, వార్డు సభ్యులు గండమల్ల అభిలాష్ బాబు దోమల్ల శ్యామల, భూక్యా అచ్చుమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు కుమార్, గుంజ ఎల్లమంద బత్తుల వెంకటనారాయణ గండమల్ల సుందర్ రావు మెట్టు అంజనేయులు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి. గోపాల్ రావు పాల్గొన్నారు



# బోటితండా సర్పంచ్ తులసీరాం మృతి

### నివాళులర్పించిన నాయకులు

**టీ మీడియా,జనవరి21, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండల పరిధిలోని బోటితండా గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య తులసిరాం(45) బుధవారం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందారు.ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో తులసీరామ్ బోటితండా సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచుగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే తులసీరామ్ అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. కొద్దిరోజుల పాటు అక్కడే చికిత్స పొందిన తులసిరాం ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించడంతో వైద్యుల సలహాతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. మృతి చెందిన సర్పంచ్ తులసీరామ్ కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

**నివాళులర్పించిన వైరా ఎమ్మెల్యే, సీపిఎం నేతలు**

సర్పంచ్ తులసీరామ్ మృతదేహాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ , కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, సీపీఎం నాయకులు పీ.సోమయ్య, భూక్య వీరభద్రం, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, అజ్మీర శోభన్ , వివిధ పార్టీల నాయకులు , సర్పంచులు సందర్శించి నివాళులర్పించారు.

## గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి మృతి



**టీ మీడియా ,జనవరి21, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలం గాదెపాడు గ్రామానికి చెందిన బీఆరచవతీతీచస్ సీనియర్ నాయకుడు దాచేపల్లి కృష్ణారెడ్డి(60)బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో కన్నుమూశారు. ఉదయం నుండి చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఇల్లెందు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు..మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. గ్రామ పెద్దగా వ్యవహరించే కృష్ణారెడ్డి అకాల మరణంతో గాదేపాడు పరిసర గ్రామాలలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు (డివి సార్), లతోపాటు నాయకులు పీ.సోమయ్య, భూక్య వీరభద్రం, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, ఎండి ఇస్మాయిల్ సందర్శించి నివాళులర్పించారు.



# టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరించిన కామేపల్లి ఎస్సై

**టీ మీడియా, జనవరి 21, కామేపల్లి:**కామేపల్లి ఎస్సై శ్రీకాంత్ బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం డిజిటల్ మీడియా రంగంలో రాణిస్తున్న టీ మీడియా 2026 సంవత్సరం నూతన క్యాలెండర్ను ఎస్సై చేతుల మీదుగా క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ టీ మీడియా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలకు ఎప్పటికప్పుడు వార్తలను అందిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు చేరవేయడంలో అగ్రభాగాన ఉండాలని మరింత ఆదరణ పొందాలని కామేపల్లి ఎస్సై ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్ టీ మీడియా రిపోర్టర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధోన్మాదంతో

తవిసిబోడు లో కూలి, పోడు పోరాట యోధుడు సిపిఎం సీనియర్ నాయకులు రేమల బిక్షం సంస్మరణ సభ సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పీ.సోమయ్య మాట్లాడుతూ ప్రపంచంలోని సహజ వనరులపై కన్నేసిన అమెరికా, వనరులున్న దేశాలను తన గుప్పెట్లో ఉంచుకోవటానికి బెదిరింపు చర్యలకు పాల్పడుతుందని అని అన్నారు.భారతదేశం నుంచి వచ్చే వస్తువు లపై టారిఫ్ పెంచుతూ ఇతర దేశాల నుండి దిగుమతులపై ఆంక్షలు పెడుతున్న అమెరికా దూకుడు చర్యలపై ప్రధాని మోడీ మౌనం వహించటం విచారకరమన్నారు. దేశంలో కుల, మత ప్రాంత విభజనతో ప్రజలను విభజిస్తూ పాలిస్తున్నారని విమర్శించారు. దేశ సంపదను అదాని అంబానీలకు కట్టబెడుతున్న నేటి పరిస్థితులలో కమ్యూనిస్టులు ఎర్ర జెండా బలపడాల్సిన సమయంలో రేమల బిక్షం వంటి కామ్రేడ్ని కోల్పోవడం ప్రజా ఉద్యమానికి తీరని లోటు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీస మద్దతు ధర చట్టం లేకపోవడం, ఉపాధి హామీ పథకాన్ని వెన్ను విరిచే విధంగా పేర్లు మార్చి గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేయడం, వందల సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ బిల్లులుగా తెచ్చి పేదల హక్కులను హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే రేమల్ల బిక్షమయ్యకు ఇచ్చే నిజమైన నివాళిని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, భూక్య వీరభద్రం , జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, తూము సుధాకర్, బాదావత్ శ్రీను, నాయకులు మన్నెం బ్రహ్మయ్య, రేగళ్ల మంగయ్య, ఎనమనగండ్ల రవిబాబు, అజ్మీర శోభన్ బాబు, రేమల బాబు, రేమల వీరస్వామి, రేమల్లె జైపాల్, కొర్సా కోటి, నునవత్ వెంకన్న, ఎస్ కే చిన్న సైదులు, దొంతసర్ప లాలయ్య, గ్రామ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగానికి

రాజ్యాంగం లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయన్నారు. సమాజంలో కుల, మత విభజనలను పెంచుతున్నాయని తెలిపారు. అదానీ, అంబానీ వంటి కార్పొరేట్?ల నియంత్రణలో రాజకీయాలు ఉండటం, వారి వ్యాపార ప్రయోజనాల కోసం రాజ్యాంగ లక్ష్యాలను పక్కన పెట్టడం ఒక పెద్ద సమస్యగా సూచించారు. అవినీతి, అధికార దుర్వినియోగం ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తూ, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రక్షణలు సరిగా అమలు కావడం లేదన్నారు. సామాజిక వ్యవస్థ సంక్షోభంలో పడుతుందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను తగ్గించకపోతే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని అంబేద్కర్ రాజ్యాంగాన్ని సమర్పించే సమయంలో ఉటంకించిన వ్యాఖ్యలు నేటికీ వాస్తవ రూపాలుగానే ఉన్నాయన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ సూత్రాలను కార్పొరేట్ శక్తులు ప్రభావితం చేస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు.

**రాజ్యాంగానికి స్వతంత్రత లోపం**

ఎన్నికల ప్రక్రియ, పాలనలో అవినీతి పెరుగుతుందని అన్నారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం వంటి సంస్థల స్వతంత్రత లోపిస్తోందన్నారు. పార్లమెంటరీ హక్కులు హరించి వేయబడుతున్నాయని తెలిపారు. మన విద్యలో శాస్త్రీయత లోపిస్తోందన్నారు. రాజ్యాంగపు ప్రాథమిక స్ఫూర్తిని దెబ్బతీసే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయన్నారు. రాజ్యాంగం ఆశయాలను కాపాడటం, ప్రజల భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం అవసరమని అన్నారు. ఈ సెమినార్ సందర్భంగా ఎసచవతీతీచఫచవతీతీచ పూర్వ విద్యార్థుల వేదిక కోఆర్డినేషన్ కమిటీ ప్రొఫెసర్ కాశీంకు పుస్తక బహూకరణ చేసింది. ఈ కార్యక్రమంలో ఎసచవతీతీచఫచవతీతీచ పూర్వ విద్యార్థుల వేదిక నాయకులు ఎం. సుబ్బారావు, నరేందర్, బాలాజీ సింగ్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.